VISADAANDHRA Phone No: 75501 ఉదయం ★★★ Regd No: 203

విశాలాంధ్ర

దిన పత్రిక 16 పైసలు

	కౌంటర్‌ద్వారా	పోస్టుద్వారా
వెలకు	రు. 4-88	రు. 5-20
3 నెలలకు	14-60	15-60
6 నెలలకు	29-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40

ఆదివారం సంచిక 18 పైసలు

సంపుటి 23 సంచిక 227 | విజయవాడ 14-11-73 బుధవారం | 4 పేజీలు 16 పైసలు

704279

మూలు వస్త్రాల ధరల విధానం పునర్వ్యవస్థీకరణ

ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, నవంబరు 13

మూలు వస్త్రాల ధరల విధానాన్ని పునర్వ్యవస్థీకరించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు రాజ్యసభలో వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ ప్రకటించారు.

దిగుమతి సౌకర్యాల దుర్వినియోగాన్ని అరికట్టే చర్యలు

నిబంధనలను పటిష్టవంతం చేసేందుకు కమిటీ ఏర్పాటు: రాజ్యసభలో వాణిజ్య శాఖామంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 13

గుత్త సంస్థలు దిగుమతి సౌకర్యాలను దుర్వినియోగ పరచటాన్ని నివారించేందుకు ప్రస్తుత నిబంధనలను కట్టుదిట్టం చేసేందుకు తమ మంత్రిత్వశాఖ ఒక కమిటీని నియమించిందని నేడు రాజ్యసభలో వాణిజ్యమంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ తెలియచేశారు.

శ్రీ కృష్ణకాంత్ ప్రభృతులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ చటోపాధ్యాయ పై విషయం చెప్పారు. 67 రకాల నున్నితవస్తువులను గుత్తసంస్థలు దిగుమతి చేసుకోవటాన్ని ప్రభుత్వం నిషేధించిందని ఆయన తెలిపారు. తమ మంత్రిత్వశాఖ నియమించిన కమిటీ, ప్రస్తుత నిబంధనలను కట్టుదిట్టం చేయటంతోపాటు, గుత్తసంస్థలు దిగుమతి చేసుకొనే వాటిలో నిషేధించవలసిన వస్తువుల జాబితాను కూడా సూచిస్తుందని ఆయన చెప్పారు.

దిగుమతి సౌకర్యాలను దుర్వినియోగపరచకుండుటకుగాను గతంలో కొంతమందిపై తర్కణా తీసుకోవటం జరిగిందని ఆయన చెప్పారు.

గుత్త సంస్థలు దిగుమతి చేసుకున్న వస్తువులను బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముతున్నాయని వదంతులు వస్తున్నట్లు మంత్రి దృష్టికి తెస్తారు.

నూనె అన్వేషణలో విదేశీసంస్థల స్థానం

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 13

తీరప్రాంతాల్లో నూనె అన్వేషణ కార్యక్రమాల్లో విదేశీ సంస్థలు కేవలం నూనె కనిక వాయువుల కమీషన్‌కు కంట్రాక్టర్లుగా వుంటాయని నేడు లోక్‌సభలో పెట్రోలియం రసాయనాల శాఖామంత్రి శ్రీ డి. కె. బరువా తెలిపారు.

వివిధ విదేశీసంస్థలతో ప్రస్తుతం సంప్రదింపులు జరుగుతూ వుండడం చేత అంతకంటే వివరాలను తెలపజాలనని ఆయన నిరాకరించారు.

బొంబాయికి 120 కిలోమీటర్ల దూరాన వున్న బాసాపూర్ బేసిన్ డ్రిల్లింగ్‌లో కనిక వాయువులు బయటపడ్డాయని తెలిపారు.

ఇంతవరకు డ్రిల్లింగ్ చేయబడిన 4500 మీటర్ల లో 16వందల మీటర్లు డ్రిల్లింగ్ జరిగిందని అందులకు 4.93 కోట్లు వ్యయమయిందని తెలిపారు.

నూనె విషయంలో ఎజిబిల ఏర్పడిన రాజకీయ పరిస్థితి దృష్ట్యా విదేశీ సంస్థలతో కలసి తీర ప్రాంతాల్లో నూనె అన్వేషణ జరపడం మంచిదిగాదా అని శ్రీ దినేష్‌మోహన్ ప్రశ్నించారు.

తన సొంత నూనె వనరులను పెంచుకోవడం మీదనే దేశ ప్రయోజనాలు ఆధారపడి వున్నాయని శ్రీ బరువా జవాబు చెప్పారు.

శ్రీ ఉండ్రవ్వన్, శ్రీ రామ్‌గోపాల్‌రెడ్డి ప్రశ్నకు సమాధానంగా కేరళ, అండమాన్ తూర్పు తీర ప్రాంతాలు నూనె అన్వేషణకు అనుకూలంగా వున్నాయని తెల్పారు.

రైల్వేలపై అదనపు భారం

న్యూఢిల్లీ, నవంబరు 13

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో రైల్వేలకు రు 159 కోట్లు నష్టం వస్తుందని నేడు లోక్‌సభలో డిప్యూటీ రైల్వే మంత్రి శ్రీ మహీపరేషీ తెలియజేశారు.

వేతనసంవు సిఫారసుల మేరకు రైల్వేలు ప్రధానంగా రు 110 కోట్లు అదనపు భారాన్ని మోయవలసి వచ్చిన దృష్ట్యా పైన తెలిపిన నష్టం వస్తోందని ఆయన తెలిపారు.

రు. 14 కోట్లు లోకో సిబ్బంది సమ్మెవల్ల నష్టం వచ్చిందని తెలిపారు.

1973-74 సంవత్సరంలో కేంద్రం పెట్టిన రు. 400 కోట్ల కోతలో ప్రణాళిక, ప్రణాళికేతర పథకాలు క్రింద తగ్గించబడిన వ్యయం ద్వారా రైల్వేలు బాటా రు. 20 కోట్లు వుందని కొన్ని ప్రశ్నలకు సమాధానంగా మంత్రి చెప్పారు.

రైల్వే బోర్డును రద్దుచేసే ప్రతిపాదన ఏదీలేదని కూడా ఆయన తెలిపారు

ఉత్తరప్రదేశ్‌లో ఓటర్ జాబితాలు

ఉత్తరప్రదేశ్ శాసనసభ గడువు 1974 మార్చి 18 [illegible] ఎన్నికలు త్వరలో [illegible] ఎన్నికలు నేడే అని నిర్ణయిస్తే [illegible] జాబితాలు పూర్తి కాగలవని న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నేడు లోక్‌సభలో చెప్పారు.

సోడియం ఫాస్ఫేట్ ఉత్పత్తికి అనుమతి

హిందుస్థాన్ లివర్ లిమిటెడ్ సోడియం ట్రిపాలి ఫాస్ఫేట్ ఉత్పత్తి ప్రాజెక్టు ప్రారంభించడానికి అనుమతిస్తూ గుత్తసంస్థల నిరోధక కమిషన్ సిఫార్సు చేసిందని లోక్‌సభలో న్యాయశాఖామంత్రి శ్రీ గోఖలే చెప్పారు.

అయితే యీ సమస్యపై కమిషన్‌లో అభిప్రాయభేదాలు వచ్చినదృష్ట్యా కమిషన్ రెండు నివేదికలను ప్రభుత్వానికి అందజేసినట్లు, అందులో ఒకటి మైనారిటీ వర్గానికి చెందిన రిపోర్టు అని తెలిపారు

విదేశీ పెత్తనం క్రింద వున్న యీ రంగానికి సోడియం ఫాస్ఫేట్ ఉత్పత్తి ప్రాజెక్టును గుత్తసంస్థల నిరోధక కమిషన్ చేసిన సిఫార్సువల్ల ఆ రంగానికి గుత్తాధిపత్యం మరింతగా పెరిగిపోయే ప్రమాదం ఏర్పడుతుందని వదంతులు సభ్యులు విమర్శించారు.

బిర్లాలకుచెందిన సంపదపన్ను కేసుల పునఃపరిశీలన

న్యూఢిల్లీ, నవంబరు 13

బిర్లా గ్రూపు సంస్థలకు చెందిన వ్యక్తులకు సంబంధించిన 123 నంబరువన్ను కేసులను పునః పరిశీలిస్తున్నట్లు నేడు రాజ్యసభలో ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ తెలియచేశారు.

మురారి నరోత్ పురుషోత్తం కపర్ది ప్రశ్నకు సమాధానంచెబుతూ ఈ కేసుల్లో బిర్లా కుటుంబ సభ్యులు, మరికొన్ని బిర్లా కంపెనీలకు చెందిన బాగస్తులు వున్నారని ఆయన తెలిపారు.

బ్రహ్మపుత్రబోర్డు ఏర్పాటుకై బిల్లు

బ్రహ్మపుత్ర లోయలో వరదల నిరోధక చర్యలకుగాను బ్రహ్మపుత్ర బోర్డు ఏర్పాటును ప్రభుత్వం ఆమోదించిందని నేడు లోక్‌సభలో ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ తెలిపారు

ఇందుకు సంబంధించిన బిల్లుముసాయిదా సిద్ధమౌతున్నదని, యీ పార్లమెంటు సమావేశంలోనే ప్రవేశపెడబడుతుందని ఆయన తెలిపారు.

పెద్దమ్మోరి జాతరలో పగటివేషాలా?



కాదు; పెట్రోలు ధర పెంపుతో రాజధానిలో మొదలైన జంతు వాహనాలపై ప్రముఖుల పోటీలు

చొక్కారావు ఢిల్లీ పయనం

హైదరాబాద్, నవంబరు 13

రాష్ట్ర నాయకత్వ సమస్యపై అధిష్ఠాన వర్గంతో చర్చలు జరుపుటకు మాజీమంత్రి శ్రీ జె. చొక్కారావు నేడు ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

నాయకత్వ రంగంలో వున్న అభ్యర్థుల్లో శ్రీ చొక్కారావుకూడా ఒకరు. మరో ఇద్దరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మాజీ మంత్రి శ్రీ జె వెంగళరావు యింతక్రితమే ఢిల్లీ వెళ్ళివున్నారు.

మరో అభ్యర్థి మాజీ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ప్రస్తుతం కాను ఢిల్లీ వెళ్ళే కార్యక్రమం లేదని తెలిపారు.

ఇది ఇలా వుండగా, ఆయా అభ్యర్థులను బలపరిచే వారు ఢిల్లీలో జరిగే చర్చలకు మాలను ఎప్పటికప్పుడు తెలుసుకొనడం జరుగుతున్నది

ఇప్పటికే చాలామంది శాసనసభ్యులు ఢిల్లీకి చేరుకొన్నారు.

శ్రీ పి. వి. నరసింహారావుకు పార్టీలో మెజారిటీ వున్న దృష్ట్యా ఆయనే నాయకత్వంలో కొనసాగాలని ఆయన అనుయాయులు గట్టిగా వాదిస్తూ, ఒకవేళ శ్రీ నరసింహారావును తొలగించాలని అధిష్ఠానవర్గం నిర్ణయించేటట్లయితే, నాయకత్వ సమస్యను పార్టీ నిర్ణయానికే వదలిపెట్టాలని వారు అంటున్నారు

నాయకత్వ సమస్య మొత్తంమీద అనిశ్చితస్థితిలోనే వుందని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు

విదేశీ మారకనిల్వలు రు. 41 కోట్లు తగ్గుదల

రాజ్యసభలో శ్రీ చావన్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 13

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభం నాటిమండి ఈ నెల 2 వ తేదీవరకు భారత విదేశీమారక నిల్వలు రు. 41 కోట్ల మేరకు తగ్గిపోయాయి.

ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు రాజ్యసభలో ఈ విషయం ప్రకటించారు. సంబంధిత రెండవ తేదీనాటికి విదేశీమారక నిల్వలు రు. 7 6 కోట్లు వున్నాయని ఆయన చెప్పారు.

అపార ధాన్యాలు, ఎరువులు, క్రూడ్ ఆయిల్ దిగుమతి బిల్లులు పెరుగుదలవల్లనిదేశీ మారక నిల్వలు తగ్గిపోయాయని ఆయన చెప్పారు.

బిల్లు ఆమోదం

మంత్రి సమాధానం అనంతరం మూజువాణి ఓటు ద్వారా లోక్‌సభ బిల్లును ఆమోదించింది

వస్త్రాలపై ఎక్సైజు సుంకం

లోక్‌సభలో సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, నవంబరు 13

అన్ని రకాల వస్త్రాలపై ఒక గాటం ఎక్సైజ్‌డ్యూటీని విధించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనవల్ల నేడు లోక్‌సభలో వదలుపు సభ్యుల ఆందోళనను వెల్లడించారు. దీనివల్ల వస్త్రాల ధరలు పెరిగే అవకాశం వుందని వారు తెలియజేశారు.

టెక్స్‌టైల్స్ కమిటీ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యుల పై విధంగా ఆందోళనను వెల్లడించారు వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ బిల్లును ప్రవేశపెట్టారు. అన్నిరకాలవస్త్రాలు, వస్త్రాలను వుత్పత్తిచేసే యంత్రాలపై ఒకగాటం పన్నును విధించటానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది. దీనివల్ల వచ్చే మొత్తాన్ని టెక్స్‌టైల్ కమిటీ అవసరాలకు వినియోగిస్తారు జమ్ము కాశ్మీర్‌కు కూడా టెక్స్‌టైల్స్ తయారీని విస్తరించటానికి బిల్లు అవకాశం కల్పిస్తుంది.

మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీ బిరేన్‌దత్తా బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ తక్కువరకం వస్త్రాలను ఎగుమతిచేయటాన్ని అరికట్టడంలో టెక్స్‌టైల్స్ కమిటీ విఫలమైందని విమర్శించారు. బంగ్లాదేశ్‌కు తక్కువరకం వస్త్రాలను ఎగుమతిచేసినవిషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ దీనివల్ల బంగ్లాదేశ్‌లో భారత ప్రతిష్ఠ దెబ్బతిన్నదని చెప్పారు. కమిటీ నివేదికనుపై దర్యాప్తు జరపాలని అన్నారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ యస్. అర్ దామని మాట్లాడుతూ భారతదేశంలో ఉత్పత్తి చేసే టెక్స్‌టైల్ యంత్రాల ప్రమాణాలను పెంచాలని అన్నారు,

కమ్యూనిస్టుపార్టీ సభ్యులు డాక్టర్ రజనీ పేన్ మాట్లాడుతూ వస్త్రాల నరిక్రమ అదనపు భారాన్ని వినియోగదారులపై వేయగూడదని అన్నారు. కమిటీ వ్యవహారాలపై దర్యాప్తు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు

సంతాన్ని అర్థశాస్త్రానికి తగ్గించాలని సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ మధులిమాయే అన్నారు.

తర్కణ మంత్రి శ్రీ చటోపాధ్యాయ సమాధానం చెబుతూ సుంకంమండి నల్చే మొత్తం ఆదాయాన్ని దేశంలో వినియోగించే వస్త్రాల, విదేశాలకు ఎగుమతిచేసే వస్త్రాల నాణ్యతను పెంచటానికి వినియోగించటం జరుగుతుందని అన్నారు.

బంగ్లాదేశ్‌కు మరోసారి వస్త్రాలను ఎగుమతి చేసేదనుడు, రెండుసార్లు వాటి నాణ్యతను పరీక్షించటానికి ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ యిచ్చారు.

బిల్లు ఆమోదం

మంత్రి సమాధానం అనంతరం మూజువాణి ఓటు ద్వారా లోక్‌సభ బిల్లును ఆమోదించింది

అవో విమానాలు ఉపసంహరించే ప్రతిపాదనలేదు

రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 13

ఆవ్రో విమానాలను ఉపసంహరించే ప్రతిపాదన ఏదీలేదని పౌర విమానయాన శాఖమంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఆవ్రో విమానాలను 30 దేశాలలోని విమాన సంస్థలు ఉపయోగిస్తున్నాయనీ, వాటిని సాంకేతికంగా అభివృద్ధి పరచేందుకు వాటి నిర్వహణ వ్యయం తగ్గించేందుకు నిరంతరాయంగా కృషి జరుగుతూందని వదలుపరి ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు.

మార్చి నెలలో హైదరాబాదులో జరిగిన ప్రమాదం తర్వాత జరిపిన పరిశీలనలో పైలట్లు సూచించిన లోపం ఒక్కటిమాత్రమే కాదని తేలిందనీ, అయితే ప్రధానమైన ఆ సాంకేతిక లోపాన్ని తొలగించడం జరిగిందనీ చెప్పారు.

ప్రణాళికా సంఘ సమావేశం నేడే

న్యూఢిల్లీ, నవంబరు 13

అయిదవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాకు తుదిరూపం యిచ్చే నిమిత్తం ప్రణాళికా సంఘం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షతన నేడు సమావేశమౌతుంది. ఈ సమావేశం రెండురోజుల పాటు జరుగుతుంది.

గత పదిరోజులుగా ప్రణాళికా సంఘం కేంద్రమంత్రులను సంప్రదించి ముసాయిదాలోని వివిధభాగాలకు తుదిరూపం యిస్తున్నారు.

నేటి సమావేశంలో ప్రధానమైన అనేక అంశాలు చర్చకు రానున్నాయి ప్రణాళిక వనరుల కేటాయింపు అభివృద్ధి రేటు తదితరాలపై రేపు చర్చలు జరగవచ్చునని భావిస్తున్నారు.

బొగ్గుగనుల నిర్వహణ పరిశీలనకు కమిటీ

ప్రభుత్వ ప్రతిపాదనలో వున్నటు

రాజ్యసభలో మంత్రి శ్రీ పాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 13

దేశంలో జాతీయం చేయబడిన 750బొగ్గుగనుల నిర్వహణను పరిశీలించేందుకు ఒక కమిటీని నియమించాలని ప్రభుత్వం తలపెట్టిందని నేడు రాజ్యసభలో ఉక్కు, గనుల శాఖమంత్రి శ్రీ టి ఏ. పాయ్ తెలియచేశారు

బొగ్గు పరిశ్రమను పూర్తిగా పునర్వ్యవస్థీకరించడంతోనూ పలు చర్యలు తీసుకొనటం ద్వారా సాధ్యమైనంత త్వరలో బొగ్గు ఉత్పత్తి పెంపు చేయటం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

శ్రీమతి సావిత్రి చౌహాన్ ప్రశ్నలుబొగ్గు కొరతపై ప్రవేశపెట్టిన తీర్మానంపై సభలో చర్చ జరిగింది. చర్చలో పాల్గొంటూ పలువురు సభ్యులు,దేశంలో బొగ్గుకొరత తీవ్రంగా వుందని అన్నారు.

1972 నుంచి బొగ్గు ఉత్పత్తి పెరుగుతున్నదనీ, అయితే, బొగ్గుకు డిమాండ్ కూడా పెరుగుతున్నదనీ, పరిణామంగా డిమాండ్ కనుగుణంగా సరఫరాలు జరగటం లేదని శ్రీ పాయ్ చెప్పారు.

ఈ సంవత్సరం బొగ్గు ఉత్పత్తి ఎనిమిది కోట్ల టన్నులకు చేరుకుంటుందని అంచనా వేయబడింది. 1972-73 లో 7 84 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయబడింది.

బొగ్గు ఉత్పత్తిని, రవాణాను సమన్వయ పరచేందుకు తన మంత్రిత్వశాఖ, రైల్వే మంత్రిత్వశాఖ అనేక చర్యలుతీసుకుంటున్నాయని శ్రీ పాయ్ చెప్పారు.

బొగ్గు రవాణా, నంపిణీకి సంబంధించిన సమస్యలను పరిశీలించేందుకు ప్రభుత్వం ఒక పునర్నిర్మాణ స్థాయి కమిటీని నియమించింది. చిన్నతరహా పరిశ్రమలకు, గృహ వినియోగదారులకు, యిటుక బట్టీలకు బొగ్గును సరఫరా చేసేందుకు బొగ్గు రవాణాను త్వరితం చేయాలని ఈ కమిటీ నిర్ణయించింది అని ఆయన చెప్పారు.

5 వ ప్రణాళికాంతానికి బొగ్గు ఉత్పత్తిని 14 8 కోట్ల టన్నులకు పెంచేందుకు రు. 1000 కోట్లు అవసరమవుతాయని ఆయన తెలిపారు

బొగ్గుగనుల జాతీయకరణపై వెనుతిరిగే సమస్యే లేదని ఆయన ప్రకటించారు.

పిలవకి కేంద్ర విద్యాశాఖ అధికారి

శ్రీ నూరుల్ హసన్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 13

రాజస్థాన్‌లోని పిలనివద్దగల బిర్లాలకు చెందిన శాస్త్రీయసాంకేతిక విద్యాకేంద్రాన్ని కేంద్ర విద్యాశాఖ అధికారి రేపు సందర్శిస్తారని విద్యాశాఖ మంత్రి శ్రీ నూరుల్ హసన్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

ప్రస్తుతం ఈ కేంద్రంలో విద్యార్థులు సమ్మె చేస్తున్నారు. విద్యార్థులు బిర్లాల విద్యాకేంద్రం అధికారులమధ్య చర్చలను ఏర్పాటు చేయడంలో విద్యాశాఖ అధికారి సహాయం చేయగలరని చెప్పారు.

బిర్లాల విద్యాకేంద్రం వ్యవహారాలపై విద్యాశాఖమంత్రి ఒకప్రకటన చేయాలనిన్న నేడురాజ్యసభలో వదలుపు సభ్యుడిడిమాండ్ చేసిన విధంగా ఆయన ప్రకటనచేస్తూ విద్యా సంస్థకు చెందిన విద్యార్థుల బృందం నేటి మధ్యాహ్నం తనను కలుసుకున్నదని చెప్పారు. తర్కణకు సిద్ధంగా వున్నామని విద్యార్థులు తెలియజేశారని, అందుచేత విద్యాశాఖ అధికారిని పంపుతున్నామని అన్నారు.

నవంబరు 7 వ తేదీన విద్యాశాఖ అధికారి విద్యార్థినాయకులతోను, సంస్థ డైరెక్టర్లతోను చర్చలు జరిపారని శ్రీ నూరుల్ హసన్ తెలియజేశారు. అయితే తమ డిమాండ్లను ముందుగా అంగీకరించాలని విద్యార్థులు కోరడంతో సమస్య పరిష్కారానికి విద్యాశాఖ అధికారి చేసిన ప్రయత్నాలు ఫలించలేదని ఆయన అన్నారు.

రాజ్యసభలో ప్రత్యేకచర్చ నేడే

న్యూఢిల్లీ, నవంబరు 13

పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెరుగుదలపై రాజ్యసభలో రేపు ప్రత్యేక చర్చ జరుగుతుంది.

ధార్‌తో ఎస్సార్ చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 13

పశ్చిమ జర్మనీ ఆర్థిక సహకార శాఖ మంత్రి డాక్టర్ ఎడ్వర్డ్ ఎస్సార్ నేడు ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ డి. పి. ధార్‌తో చర్చలు జరిపారు.

అయిదవ పంచవర్ష ప్రణాళికలో ప్రాధాన్యతలు, కార్యక్రమాల ప్రాతిపదికగా భారత-పశ్చిమ జర్మనీల మధ్య ఆర్థిక సహకారాన్ని పెంపొందించు కొనటానికి గల అవకాశాలను వారు పరిశీలించారు.

చర్చలలో ప్రణాళికా సంఘం సభ్యులు, శ్రీయుతులు యస్. శక్రవర్తి, వి. కృష్ణమాచారి పాల్గొన్నారు.

ఎస్ విలువ తగ్గింపు

టోకియో, నవంబరు 13

ఎస్ విలువను రెండు శాతం తగ్గిస్తున్నట్లు జపాన్ సెంట్రల్ బ్యాంక్ నేడు ప్రకటించింది

నూతన మారకంరేటు ప్రకారం 280 ఎస్‌లు ఒక అమెరికన్ డాలర్‌కు సమానం.

నవంబరు 26 వ తేదీన బ్రెజ్నెవ్ రాక

న్యూఢిల్లీ, నవంబర్ 13

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్ భారతదేశంలో అయిదురోజులపాటు పర్యటించడానికి నవంబరు 26 వ తేదీన ఇక్కడికి వస్తారని నేడిక్కడ అధికారయుతంగా ప్రకటించారు.

బ్రెజ్నెవ్‌తోపాటు వచ్చేవారిలో సోవియట్ విదేశాంగశాఖమంత్రి అండ్రీ గ్రోమికో, వుంటారని ప్రకటించారు.

ఈజిప్ట్ ఇజ్రాయిల్ చర్చల్లో ప్రతిష్టంభన

టెల్ అవీవ్ వైఖరి ఫలితంగా

కైరో, నవంబర్ 13

కైరో, సూయజ్ రోడ్డుపైగల తన చెక్ పోస్టులను బదాన దళాలకు ఇజ్రాయిల్ అప్పగించక పోవటంలో అధికారులు కుదిరిన శాంతి విరమణ ఒప్పందాన్ని అమలుపరచేవిషయంపై ఈజిప్టు, ఇజ్రాయిల్ అధికారులమధ్య జరుగుతున్నసమావేశంలో ప్రతిష్టంభన ఏర్పడినట్లు ఈజిప్టు అధికార పత్రిక అల్-అహ్రామ్ నేడు తెలియజేసింది. ప్రతిష్టంభనకు దారితీసిన విషయాలను [illegible] రాయబార కార్యాలయ [illegible] దింపవలసి రావచ్చునని తెలియజేసింది.

కైరో సూయజ్ రోడ్డుపైగల ఐదు చెక్‌పోస్టులకు సంబంధించి ఈజిప్టు ఇజ్రాయిల్‌లమధ్య ఏర్పడిన విభేదాలపై జ్ఞాపికలిస్తూ పై విధంగా తెలియజేసింది.

తమిళనాడుచే త్వరలో స్వంత నౌకా కార్పొరేషన్

మద్రాసు, నవంబరు 13

తమిళనాడు ప్రభుత్వం త్వరలో స్వంత నౌకా కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయనున్నది. కార్పొరేషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి రాష్ట్రప్రభుత్వం పొందింది

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ యస్. రామచంద్రన్ నేడిక్కడ పత్రికా విలేకరులతో పై విషయాన్ని తెలియజేస్తూ అయిదవ ప్రణాళికలో ఇందుకోసం కోటి రూపాయలు కేటాయిస్తామని అన్నారు. త్వరలో కార్పొరేషన్‌ను రిజిస్టరు చేయిస్తామని. మూడు లేక నాలుగు నెలలలో పనిని ప్రారంభిస్తుందని అన్నారు.

నగరంలో బస్సుల సంఖ్య పెంచే సూచన

పెట్రోలు ధరలు పెరిగిన దృష్ట్యా, రవాణాపై ఏర్పడిన ఒత్తిడిని ఎదుర్కొనే నిమిత్తం నగరంలో బస్సులను పెంచాలని మరిన్ని ఆటోరిక్షాలకు లైసెన్సులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్లు ఆయన చెప్పారు.

వెంటనే వంద బస్సులు అవసర మౌతాయని అన్నారు.

విశాలాంధ్ర

1973 నవంబరు 14 బుధవారం

ధరల పెరుగుదలకే దారితీస్తున్న విధానాలు

ఇప్పటికే యింతకుముందెన్నడూ లేనంతగా పెరిగిన ధరలింకా పెరగకుండా చూడటమే ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆర్థికమంత్రి శ్రీ చావన్ లోక్‌సభలో చర్చ సందర్భంగా మరోసారి ప్రకటించారు. 'ఈ విషయమై ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఈ శీతాకాల సమావేశాల తొలిరోజున కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యస్. యం. బెనర్జీ ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై జరిగిన చర్చకు శ్రీ చావన్ సమాధానంలోని ప్రధానాంశ మిది.

ధరల పెరుగుదల నరికట్టడానికి తాము తీసుకొనబోయే నిర్దిష్ట చర్య లేమిటో సూచించకుండానే ఈ ఏడాది అనుకూలంగా వున్నదనుకొంటున్న ప్రకృతిపరిస్థితులపైనా, ఫలితంగా వచ్చే అధికోత్పత్తి అంచనాలపైనా ఆధారపడి చేసిన ఆశావహమైన పునరుద్ఘాటన తప్ప ఆర్థికమంత్రి సమాధానంలో చెప్పుకోదగిన కొత్త అంశాలేవీ లేవు. ఈ ఆశాభావమైనా నరికొత్తదేం కాదు. అక్టోబరు 29 న ఉత్తరప్రదేశ్‌లో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ "అమ్మ, ఇక ఎడ్లరోజులు గతించినట్లే" నని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇదే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. సరిగ్గా పదిరోజులైనా తిరగకముందే పెట్రోల్, కిరోసిన్‌లపై విపరీతమైన ఎక్సైజ్ సుంకం విధిస్తూ మరో ఆర్డినెన్సు రానే వచ్చింది. కనీసం పదిరోజుల్లో పార్లమెంటు ఎలాగూ సమావేశం కానున్నదనే విషయం తెలిసి సాధారణ నియమావళి ప్రకారం పన్నులను విధిస్తూ చట్టం ప్రతిపాదించి ఆమోదం పొందడానికి కూడా ఓపిక లేక హడావుడిగా ఆర్డినెన్స్‌ద్వారా పన్నులు వేసే దొడ్డిదారిని ప్రభుత్వం చేబట్టింది. ఇందువల్ల పెట్రోలియం ఉత్పత్తుల ధరలు మాత్రమేకాక ఇతర నిత్యజీవితావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజల జీవనం మరింత దుర్భరమవుతుందని తెలియదా? నూనె ఉత్పత్తి దేశాలు క్రూడ్ ధరలు పెంచడం మూలంగా తాము ధరలు పెంచక తప్పు లేదనే వాదన తెస్తున్నారు. అలా అయితే ఆ మేరకే పెట్రోల్, కిరోసిన్ ధరలు పెంచకుండా సంబట్లో సబ్సిడియా అని బడ్జెటు లోటును భర్తీ చేయడానికి పరోక్ష పన్నుల రూపేణా ఎక్సైజ్ [illegible] యిబ్బడి, ముబ్బడి ఎందుకు విధించవలసి వచ్చింది? దానికి బదులు వినియోగం తగ్గించడానికి లేదనింగు విధింపుపుకు రాష్ట్రాలు అంగీకరించడం లేదు కనుక అది అనివార్యమనే వాదాన్ని పెట్రోలియంశాఖ మంత్రి శ్రీ బరువా తెస్తున్నారు. ఇందుకు ఎలాంటి ప్రకృతి కారణాలు ప్రతిబంధకం కాదే!

ఉత్పత్తి పెరిగితే ధరలు వాటంతటికవే తగ్గిపోతాయని, అందుకని అధికోత్పత్తికి అంతరాయం కలిగించే సమ్మెలు, చర్యలకు పూనుకోవద్దని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని మరో వాతవాదనే తిరిగి ఏకరువు పెట్టి అలా సహకరించమని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఉత్పత్తి పెరిగితే ధరలు తగ్గడం అనే సాధారణ పెట్టుబడిదారీ ఆర్థిక సూత్రాలకుకూడా అంతుబట్టని సమస్యగా తయారైంది యిప్పుడు మన పరిస్థితి. చెరుకు ఉత్పత్తి, పంచదార వుత్పత్తి పెరిగింది. చెరకు పండించే రైతులకు పెద్దగా ధరలేం ప్రభుత్వం పెంచలేదు. ఉత్పత్తి పెరిగింది కాబట్టి పంచదారపై కంట్రోలూ అనవసరమని రద్దుచేశారు. అయినా పంచదార ధర ఏమైనాతగ్గిందా? కనీసం పెరగకుండా నిరోధింపబడిందా? లేదన్న వాస్తవాన్ని ప్రభుత్వమూ, రిజర్వు బ్యాంకు నివేదికలే అంగీకరిస్తున్నాయి.

ఉత్పత్తి ఎంతపెరిగినా నిల్వలను స్వాధీనంచేసుకొని పంపిణీ వ్యవస్థనుకూడా ప్రభుత్వం చేపట్టినపుడే ఆ పెరిగిన ఉత్పత్తివలన ప్రయోజనాలు సామాన్య వినిమయదార్లకు చేకూరగల అవకాశం వుంటుంది. అది లేనిదాకా పంపిణీ, మార్కెటు టోకు వ్యాపారులు, దొంగనిల్వదార్లు, బ్లాక్ మార్కెటీర్ల ఆధీనంలో వున్నంతకాలం ప్రజలకు పండినా కరువే; ఎండినా కరువే. ఇదివరలోనూ విరగబడి పంటలు (బంపర్) పండిన సంవత్సరాలు లేకపోలేదు, అప్పుడుకూడా ధరలు తగ్గి ప్రజలకు వెసులుబాటు కలిగించిన జాడే లేదు. పరపతి విషయం వచ్చే సరికి రిజర్వుబ్యాంకు ఈ దొంగ నిల్వదార్లకీ, బ్లాక్ మార్కెటీర్లకీ, టోకు వ్యాపారులకీ మొగ్గుచూపడం జరుగుతున్నది. గోధుమ టోకువ్యాపారాన్ని బలవంతపు మొక్కుబడిగా తూట్లుపొడిచి అమలుజరిపిన కేంద్ర ప్రభుత్వం బియ్యం విషయంలో అసలుకే ఎసరు పెట్టింది. ఇక పెరిగిన ఉత్పత్తిని, నిల్వలను ఆకట్టుకొని మార్కెటును శాసించే దెవరు? బాగా పండిన సంవత్సరంలో టోకు వ్యాపారం జాతీయం చేసి నిల్వలను నేకరించవలసిన అవసరం మరింతగా వుండగా, సరిగ్గా యిప్పుడే దానికి స్వస్తి చెప్పడం ఏ వర్గ ప్రయోజనాల కొరకు? ఈ విధానాలు ధరలు పెరగడానికే కాక తగ్గడానికి దారితీస్తాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నదా?

ఆహార కల్తీల నిరోధక చట్టం సవరణ

ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 12

కల్తీదార్లకు కనికిష్టాలు విధించేందుకు వీలుగా ఆహార కల్తీల నిరోధక చట్టాన్ని సవరించాలని ప్రభుత్వం తలపెట్టింది.

ఆరోగ్య, పౌరసరఫరాల నియంత్రణ శాఖ కేంద్రమంత్రి ఎ. కె. కిస్కూ నేడు లోక్‌సభలో ఈ విషయాన్ని ప్రకటించారు.

విజయవాడలో వర్ణాంతర వివాహం

విజయవాడ, నవంబరు 12

కుమారి భానుమతి, శ్రీ సాహెబ్ కుమారుడు వర్ణాంతర వివాహం విన్న సాయంత్రం ఆత్మహత్య చేసుకున్నారు. ఆదివారం ఉదయం ఆమె తండ్రి ఇంట్లో ఉరివేసుకున్నారు. శ్రీమతి హేమలత అనాథ ప్రత్యక్షమైనట్లు పోలీసులన్నారు.

మాస్కోకు అరాఫత్

కైరో, నవంబరు 12

సోవియట్ నాయకులతో "అతి ముఖ్యమైన" చర్చలకై పాలస్తీనా విముక్తి ఉద్యమ నాయకుడు యాసర్ అరాఫత్ గత రాత్రి మాస్కో వెళ్ళారు.

ఆయన శనివారమే మాస్కో వెళ్ళాల్సి ఉంది. కాని ఈజిప్టు అధ్యక్షుడు సాదాత్‌తో చర్చించాక అరాఫత్ అకస్మాత్తుగా ఆగిపోయి అనుకున్నందువల్ల ప్రయాణంలో జాప్యం జరిగిందని "అల్‌అహ్రామ్" పత్రిక తెలిపింది.

కాగా అల్జీరియాలో రాజు ఫైసల్‌తో చర్చించిన తర్వాత అయన నిన్న యిక్కడికి వచ్చారు.

ఎత్నిమానియాపై అంతర్జాతీయ శాంతి మహాసభకు పాలస్తీనా ఉద్యమ ప్రతినిధులను తీసుకువెళ్లిందిగా సోవియట్ అయనను కోరినట్లు అధికార వర్గాలంటున్నాయని ఎ.ఎఫ్.పి. కథనం. ఆ సభలో పాలస్తీనావారు పాల్గొనడానికి ఇజ్రాయిల్ తప్ప మిగతా అన్ని అరబ్ దేశాలూ సుముఖంగా ఉన్నాయని భావించి ఐక్యరాజ్యసమితి ఆ వార్త పంపక తప్పలేదు.

గుత్త వ్యాపారులవల్ల చేపల పరిశ్రమకు ప్రమాదం

కేరళ మంత్రి హెచ్చరిక

కొచ్చిన్, నవంబరు 11

కేరళలో చేపల పరిశ్రమను స్వాధీనం చేయకుండా విదేశీ పెట్టుబడిదారులు, దేశీయ గుత్త వ్యాపారులు చేస్తున్న ప్రయత్నాలను గురించి రెవిన్యూ మంత్రి శ్రీ వేలాయుధన్ గత రాత్రి ఇక్కడ హెచ్చరించారు.

సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారుల అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ ఈ విధానాలను నిలారించకపోతే దేశం పరిశ్రమలో పట్టిన దాదాపు 300 మంది చిన్న పరిశ్రమ దారులు నామరూపాలు లేకుండా పోతారని, ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కి కూడా విఘాతం కలిగిస్తుందని అయన అన్నారు.

ఈ ప్రమాదాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని, కేంద్రం దృష్టికి కూడా తీసుకొనిపోవడం జరిగిందని అన్నారు.

కేంద్ర ప్రణాళిక కాలంలో కేరళలో ట్రాలర్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవకాశం వున్నదని అయన తెలిపారు.

చర్చలలో పాల్గొనేందుకు పీరియా షరతు

రెహమ్యూన్, నవంబరు 11

రెండు అగ్రరాజ్యాల ఆత్మరక్షణాగార నిష్పత్తుల తగ్గింపు చర్చలలో మాత్రమే పీరియా పాల్గొనగలదని విదేశాంగ మంత్రి అబ్దుల్ హలీమ్‌ఖద్దం నేడు ప్రెంచ్ పార్లమెంటు ప్రతినిధివర్గానికి చెప్పారు.

పీరియోరోపాలు యూరప్, ఆఫ్రికాదేశాలు కూడా చర్చలలో పాల్గొనాలని అయనన్నారు.

బెజ్నెవ్-టిటో చర్చలు ప్రారంభం

మాస్కో, నవంబరు 12

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్, యుగోస్లావియా అధ్యక్షులు టిటోల మధ్య నేడు క్రిమ్‌లో చర్చలు ప్రారంభమైనాయని పెటికా తెలిపింది.

సోవియట్-యుగోస్లావియా మధ్య సంబంధాల అభివృద్ధికి కృషిచేయడంకు, ఇరుదేశాల ప్రయోజనాలకు సంబంధించిన సమస్యలను వారు చర్చించారని ఆ వార్తా సంస్థ తెలియజేసింది.

జవహర్‌లాల్ నెహ్రూ ఫెలోషిప్ అవార్డులు

న్యూఢిల్లీ, నవంబరు 12

1973 సంవత్సరానికి జవహర్ లాల్ నెహ్రూ ఫెలోషిప్ అవార్డులను కామ్యూనిస్టు లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ అఫ్ అడ్వాన్సుడ్ స్టడీ ప్రొఫెసర్ డాక్టర్ యస్. యన్. ఆర్. రావు, బొంబాయికి చెందిన నాటక రచయిత శ్రీ విజయ తెండుల్కార్ అను ఇద్దరికనని.

జవహర్‌లాల్ నెహ్రూ స్మారకనిధివారు నేడిక్కడ ఒక ప్రకటనలో పై విషయాన్ని తెలిపారు.

వీరికి నెలకు రు. 30 వేల దామ్మున నెలసరి స్టైపండ్, సంవత్సరానికి రు. 10 వేల గ్రాంటు మంజూరులోగూ రెండు సంవత్సరాల పాటు యివ్వబడుతుంది.

పేట్ గోవిందదాస్ రికార్డు

న్యూఢిల్లీ, నవంబరు 12

లోక్‌సభ సభ్యులు శ్రీ సేఠ్‌గోవిందదాస్ కేంద్ర అసెంబ్లీలో 50 సంవత్సరాల సభ్యత్వాన్ని పరిపూర్ణం చేసుకున్నారు.

భారత అసెంబ్లీలోని కాక ప్రసంగ అసెంబ్లీలలో అయన తరిగాక్షి సృష్టించి నున్నారు. ప్రిటిష్ కామన్స్‌సభలో విన్‌స్టన్ చర్చిల్ 50 సంవత్సరాలకు పైగా సభ్యుడుగా వున్నారు. అంతకే అయన మధ్యలో రెండుసార్లు పదవ్యవ్యాన్ని కోల్పోయారు.

77 సంవత్సరాల వయసుగల శ్రీ గోవిందదాస్ 1919 లో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. రైతుల ప్రతినిధిగా 1923 లో అయన సెంట్రల్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆ సంవత్సరంలో మంత్రి మోతిలాల్ నెహ్రూ, పండిత్ మదన్ మోహన్ మాలవీయా, మహమ్మద్ అలీ జిన్నాలు కూడా సెంట్రల్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

ఉప్పు సత్యాగ్రహానికిముందు 1931 లో కాంగ్రెస్ వారుకూ అసెంబ్లీకి మంచి అయినకు సర్వసమ్మతి మాత్రమే అయిన అసెంబ్లీదార్ సత్యాగ్రహాన్ని కోల్పోయారు. 1934 లో అయన తిరిగి అసెంబ్లీకి ప్రవేశించారు.

అప్పటినుంచి శ్రీగోవిందదాస్ సెంట్రల్ అసెంబ్లీకి, కాన్‌స్టిటిట్యుయంట్ అసెంబ్లీ, లోక్‌సభలలో సభ్యునిగా వుంటున్నారు.

చిలీలో సైనిక స్థావరంపై గెరిల్లా దాడి

కాంటియాగో, నవంబరు 11

చిలీ సైనిక ముఖాలు చెందిన సైనిక స్థావరంపై నేడు గెరిల్లాలు దాడి జరిపారు సైనిక ముఖాలపై ప్రజాప్రతిఘటన క్రమంగా ఉధృతమవుతున్నట్లు తెలుస్తున్నది

సైనిక ముఖ డాక్టర్ అలెండిని హత్య తరువాత అధికారం చేపట్టిన అతనతరం గెరిల్లా దళాలు యింత పెద్ద ఎత్తున సైనిక ముఖ స్థావరాలపై దాడి జరపడం ఇదే మొదటి

దాడిలో తమ దళాలకు ఎలాంటి నష్టం జరగలేదని సైనిక ముఖా నాయకులు అనగలరే అగస్టోపినోచెట్ పెల్లడించారు, అయిన మిలిటరీ అకాడెమీ మధ్యేలిని ప్రసంగిస్తూ పై విషయం తెలిపారు.

ధరల పెరుగుదలపై సమ్మెల ప్రభావం

—శ్రీమతి గాంధీ

న్యూఢిల్లీ, నవంబరు 12

సమ్మెల ప్రభావం ప్రత్యేకంగా రైల్వేలు, ఓడరేవులలో సమ్మెల ప్రభావం, ఆహారం, ఇతర నిత్యావసరాల వస్తువుల ధరలపై తక్షణమే పడుతుందని ప్రధాని శ్రీమతి గాంధీ అన్నారు.

ఆహార, ఇతర నిత్యావసరాల వస్తువుల రవాణాకు ఆటంకం జరిగితే, దాని తక్షణ ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతుందని అయన అన్నారు

స్థానిక దినపత్రిక సంపాదకులతో శ్రీమతి గాంధీ పైవిధంగా తరచు పెరుగుదలకు సమ్మెలే కారణమని అయన చెప్పలేదని, అయితే సమ్మెలు, బంద్‌ల వల్ల పరిస్థితి గందరగోళ పరిస్థితిని కలిగించకుండా కోరుతాయని అయన అన్నారు.

ప్రజలు, ప్రభుత్వము ఏమిచేయాలి అని ప్రజల దృష్టికి తేవడానికి ఇదొకటి, ప్రతి రాష్ట్రం ఆందోళనను పెంచుతున్నారు. ఇలా ఆందోళనలను పెంచుకోవడంకూడా ధరల పెరుగుదలకు దోహదం చేస్తుంది.

కాగా నిత్యావసరాల కొరత నివారణకని శ్రీమతి ఇందిరాగాంధీ అలగిరిపరిశీలనలో అనేక ఇతర అంశాలుకూడా వున్నాయి. కొరగాయల ధరల పెరుగుదలకు కారణం నాణ్యత పరమం లేకు. పెట్రోలు ధర పెంచడమైంది. డీజిల్ ఆయిల్ ధర పెంచలేదు. డీజిల్ ఆయిల్‌తో నడిచే బస్సులు, ట్రక్కులతోపాటు అన్ని వాహనాల ధర్లీలు పెంచడమైనది అని అయన అన్నారు.

ఇతర పారిశ్రామిక యూనిట్లు, ఇంజినీరింగ్ పరిశ్రమ, ఆటోమొబైల్ పరిశ్రమ తమకన్న కారణాలవల్ల దేశం అనేక ఆటంకాలను ఎదుర్కొంటున్నదని అయన అన్నారు. దీని తో పాటు అనేక ఇతర అంశాలు ప్రస్తుత ఆందోళకి దారి తీయాయని అయన అన్నారు.

గుజరాత్ శాసనసభలో సిండికేట్, జనసంఘ్ వాకౌట్

గాంధీనగర్, నవంబరు 12

వ్యవసాయ భూముల పరిమితి నిబంధన వ్యతిరేకంగా "కైతులు" ప్రదర్శనపై జరుగుతున్న తీర్మానం ప్రతిపాదించి పెద్దఎత్తున గందరగోళం చేసిన సిండికేట్, జనసంఘ్ సభ్యులు, కొందరు ఇండిపెండెంటు నేడు గుజరాత్ శాసనసభ నుండి వాకౌట్ చేశారు.

శాసనసభలోని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బజార్‌ఓలా మాత్రం తూగిక్షి పరిమితి నిబంధన వ్యతిరేకంగా వాకౌట్ చేయలేదు.

నిబంధనపై తన్నుకై శ్రీ కోయా శాసనసభ సమావేశం నేడు ప్రారంభమయినది. అంతకుముందు కీ. శే. వల్లభాయిపటేల్‌వల్ల కాంగ్రెస్ మంత్రివర్గం ఆగోరబలాగా ప్రవర్తిస్తున్నదని ఆరోపిస్తున్న తీర్మానానికి అనుమతి అభిలషణలేదు. దానితో 16 మంది సిండికేట్ శాసన సభ్యులు వాకౌట్ చేశారు. ఆ వాకౌటులో కమ్యూనిస్టుపార్టీ, జనసంఘ్ ఇండిపెండెంట్లు చేరలేదు.

సిండికేట్ సభ్యులు మళ్ళీ శాసనసభలో కి వచ్చి తూగిక్షి పరిమితికి వ్యతిరేకంగా నినాదం "కైతులు" ప్రదర్శనపై తమ్మలాడ అని జాయిలా తీర్మానం ప్రతిపాదించారు. కాను సెలాకలెనిన తర్వాత మళ్ళీ దానిని ప్రవేశపెట్టవలసి స్పీకర్ శ్రీ జీలా వ్యవస్థకోరారు. దీనికంత మిగతాసభ్యులు సభలో తర్కించకపోయారు, తీర్మానాలకు కొందరు చేశారు అన్నారు. దీనితో తెల్పిలోనూ సిండికేట్ సభ్యులు నిరసనగా తెలిపి వాకౌట్ చేయగా మిగిలిన సభ్యులు ఆనందం సభ్యులూ, ఇండిపెండెంటులూ మాత్రం సమావేశం కాగా.

బిర్లా సంస్థలో అవకతవకలు

తక్షణ జోక్యానికై శ్రీ యోగీంద్ర హాండా డిమాండ్

జైపూర్, నవంబరు 11

పిలానీలోగల బిర్లాకు చెందిన టెక్నాలజీ, సైన్స్ కేంద్రం నిర్వహణను ప్రజాతంత్ర యుతం చేయడానికి తక్షణమే జోక్యం చేసుకోవలసిందిగా కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ యోగీంద్రహాండా, రాజస్థాన్ శాసనసభలో పోలిట్‌బ్యూరో గ్రూపు నాయకులు శ్రీ శేదార్‌నాథ్ శర్మ నేడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు

ఈ కేంద్రం నిర్వహణను ప్రజాతంత్ర యుతం చేయవలసిందిగా కోరుతూ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు

పిలానీలో పరిస్థితిని పరిశీలించిన అనంతరం శ్రీయుతులు యోగీంద్రహాండా, కేదార్ నాథ్‌శర్మ నేడిక్కడకు వచ్చారు వారిద్దరు ఇక్కడి ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగించారు

విద్యార్థుల ప్రశాంతంగా ఆందోళనను నిర్వహిస్తున్న దృష్ట్యా ఈ కేంద్రం నుంచి పోలీసులను ఉపసంహరించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు.

ఈ కేంద్రం నిర్వహణలో లోపాలు సిబ్బందికి, విద్యార్థులకు, ఉద్యోగులకు తగిన ప్రాతినిధ్యం ఇచ్చే విధంగా దాని స్వరూపంలో పూర్తి మార్పులు తీసుకరా వాలని వారు కోరారు.

నిర్వహణను ప్రజాతంత్రయుతం చేసేందుకు ఈ కేంద్రం అధికారులు నిరాకరిస్తే, ఈ కేంద్రం యాజమాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలని వారు కోరారు.

శ్రీ రేకు అధిష్ఠానవర్గం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 11

ఒరిస్సా కాంగ్రెసులో ఏర్పడిన అంతర్గత విభేదాలను సరిచేసి, వచ్చే సంవత్సరారంభంలో జరగనున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో పోటీ చెయ్యడానికి వీలుగా సహకరించవలసిందిగా కాంగ్రెసు అధిష్ఠాన వర్గం శ్రీ నిద్దార్థశంకర్ రేకి, శ్రీ డి. కె. బారువాకు విజ్ఞప్తి చేసింది.

శ్రీమతి ఇందిరాగాంధీ, తదితర కేంద్ర నాయకులతో సంప్రతింపులు జరిపేందుకై ఒరిస్సానుండి బుధవారం వచ్చిన పార్టీ నాయకులు, పార్లమెంటు సభ్యులు నేడు విద్యార్థశంకర్ రే, డి. కె బారువాలతో సమావేశం అయినారు.

కాంగ్రెసుపార్టీకి ప్రజల సహకారం రాబట్టేందుకై వచ్చే నెలలో ఎన్నికలు ఒకప్పుడు భువనేశ్వరిలో రాష్ట్రీయ సభ జరపాలని, రోజువారీ సమస్యలపై నిర్దిష్ట యాత్ర చేపట్టుకై జిల్లా కాంగ్రెసు నాయకులతో సంప్రతింపులు జరిపేందుకు ఎన్నికల నిర్వహణ కమిటీని నెలకొల్పాలని నిర్ణయించారు.

ప్రదేశ్ అడ్వైజరీ కమిటీ, జిల్లా అడ్వైజరీ కమిటీలలో ఎక్కువ మంచికి ప్రాతినిధ్యం కల్పించేందుకు వీలుగా కొన్ని నిర్మాణాత్మకమైన మార్పులు చేయాలనికూడా వారు అభిప్రాయపడ్డారు.

ఒరిస్సా రాష్ట్రంలోని 13 జిల్లాల రాజకీయ పరిస్థితులు అధ్యయనం చేసేందుకు ఆయా జిల్లాలోని కాంగ్రెసు నాయకులను, కార్యకర్తలను కలుసుకొనేందుకై రే, బారువా ఉభయులు ఆయా జిల్లాలలో పర్యటనజరుపుతారు.

కొచ్చిన్ నౌకానిర్మాణ కేంద్రంలో తాలినౌక

రవాణా మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 12

కొచ్చిన్ నౌకానిర్మాణ కేంద్రంలో నిర్మించే తొలి నౌకను 1974 సెప్టెంబరులో "లేక్" ఏర్పాటు చేయబడుతుందని నౌకా రవాణా మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి నేడు ప్రశ్నోత్తరాల సమయంలో లోక్‌సభలో చెప్పారు.

మొదటి నౌక నిర్మించడానికి 30 నెలలు పడుతుందని శ్రీ సి. జనార్దనన్ ప్రశ్నకు త్రిపాఠి సమాధానం చెప్పారు.

పబ్లిక్-ఎకౌంట్స్ కమిటీ నివేదిక సమర్పించిన నెలనే, రెండు కొత్త నౌకా నిర్మాణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తామని, కొచ్చి రవాణా శాఖ స్టేట్‌మంత్రి శ్రీ పి. కె. థాణు అంతకు ముందు తెలిపారు.

త్వరలోనే నివేదిక అందచేయబడుతుందని అయన అభిప్రాయపడ్డారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది ఆందోళన

కొనసాగింపు

న్యూఢిల్లీ, నవంబరు 13

ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన టెక్నీషియన్, నాన్ టెక్నీషియన్ సిబ్బంది ఆందోళనవల్ల నేడు రెండవరోజు ఢిల్లీ, బొంబాయి కలకత్తాల నుంచి విమానాలు నడపడం జరగనిన విమానాలు ఒకగంట ఆలస్యంగా బయలుదేరాయి.

అయితే మద్రాసు నుంచి బయలుదేరవలసిన విమానాలు దాదాపు మామూలు వేళకు ప్రకారమే బయలు దేరాయి.

వివిధ కేంద్రాల్లో విమానయానాలకు అంతరాయం

న్యూఢిల్లీ, నవంబరు 12

వేతన వర్ధతి మార్పుపై ఇండియన్ ఎయిర్‌లైన్స్ మేనేజిమెంటు, సాంకేతిక రహితర సిబ్బంది మధ్య వివాదం రావడంతో కొన్ని కేంద్రాల విమానయానాల్లో అవ్యవస్థ జరిగింది

ఉద్యోగులు అసంతృప్తిలో కార్పొరేషన్ కొత్త విధివిధానాలకు మేనేజిమెంట్‌కు నిర్వాయిలో ఉంది. ఇతనెక్కడ తగ్గేదిలేదు' అని ఇండియన్‌ఎయిర్‌లైన్స్ వైస్‌చైర్మన్ మార్షల్ ఏ. పి. లాల్ సాయంత్రం వార్తా కథనాలతో అన్నారు.

విమానయానాలు సరిగా నెట్టుకొస్తూ యుగి నేటి రాత్రి యిక్కడికి అందిన సూచనలు తెలియచున్నాయి. కొత్త వర్ధతి సంస్థలోని ఉద్యోగులు, ఇంజనీర్లు, సాంకేతిక రహితర సిబ్బంది మూడూ తృతీయ కేంద్రాలు ఉద్యోగుల యూనియన్ ఇప్పటికే మేనేజిమెంటుకు సమ్మె నోటీసిచ్చింది. కొత్త వర్ధతిని పాటించరాదని యూనియన్ సభ్యులకు తెలిపింది.

సాధారణంగా ఉదయంనిష్టలో 50 మంది ఉద్యోగులంటారు. కాని కొత్తవర్ధతిలో 29 మందిని మాత్రమే నియమించడం జరిగిందని ఉద్యోగుల ప్రతినిధి చెప్పారు.

కొత్త వర్ధతివల్ల తమ ఏడాది ఓవర్‌టైమ్ బిల్లులగ్గి రు. 4 కోట్ల ఆదా అవుతుందని ఏ. పి. లాల్ అన్నారు 25 వ తేదీనుండి సమ్మె చేయనున్న ఉద్యోగుల యూనియన్‌లో 11 వేలమంది సభ్యులున్నారు

ఉదయం కలకత్తానుండి బయల్దేరిన 25 ప్రయాణాలలో నేడు 2 మాత్రమే జరిగాయి. ఢిల్లీ నుండి ప్రయాణాలలో జాప్యంజరిగింది. బొంబాయి ఉద్యోగులు పాతపద్ధతి సమయాలను పాటించగా మద్రాసులో కొత్త సమయాలను పాటించారు.

'శాంతి సంపదింపుల తేదీ నిర్ణయం కిసింగర్ తెలపాలి'

గోల్డామీర్ వెల్లడి

టెల్‌అవీవ్, నవంబరు 13

ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి యూరన్ దేశం సోవియట్ నాయకుల్ని కలుసుకొని గత రాత్రి తిరిగి వచ్చారు.

తటస్థ, ఇజ్రాయిల్ శాంతి సంప్రదింపులు ఎప్పుడు ప్రారంభమయ్యే విషయమై అమెరికా విదేశాంగమంత్రి కిసింగర్ నుండి వచ్చే సమాచారం కొరకు యావత్ దేశం ఎదురుచూస్తోందని గోల్డామీర్ అన్నారు.

ఇజ్రాయిల్ శాంతి సంప్రదింపులు ఎప్పుడు ప్రారంభమయ్యే విషయమై అమెరికా విదేశాంగమంత్రి కిసింగర్ నుండి వచ్చే సమాచారం కొరకు యావత్ దేశం ఎదురుచూస్తున్నదని ఆమె తెలిపారు

వాషింగ్టన్ నుండి వచ్చిన వార్తలను పరిశీలించాలి దేశీయ శాంతి చర్చలు జరుగుతాయని అమెరికా ప్రతినిధులు ఆశిస్తున్నట్లు ఆమె తెలిపారు.

అయితే కిసింగర్ ఆ విషయాన్ని తప్పకుండా తెలియజేయగలరని, అప్పుడు ఆలోచించవచ్చునని, అప్పటికి రిమెంబరేక పెద్దధూరంలేదని ఆమె అన్నారు.

యుద్ధవైదీలమార్పిడి విషయమై ప్రత్యేకంగా ఇది అవసరమైనసమస్య, తటస్థ అతి త్వరలో మన వైదీలను విడుదల చేస్తుందని ఆశిస్తున్నానని అన్నారు

ఇజ్రాయిల్‌కో అమెరికా రక్షణ పరికరాలు అవసరాలను ప్రస్తావించగా ఇది మొదటి సారే నేనువిలుస్తున్నాను అని ఆమె అన్నారు.

హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ నిర్ణయం

హైదరాబాద్, నవంబరు 12

తరిలో 14 నుంచి 20 వ తేదీ వరకు జరుగుతున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవ సందర్భంగా దీర్ఘకాలంగా పుస్తకాలు తిరిగి యివ్వనివారికి ఎదిరించే పెనాల్టీలను రద్దు చేయాలని హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ నిర్ణయించింది.

ఈ వారోత్సవం ముగిసేలోపుగా పుస్తకాలు తిరిగి యిచ్చేవారు పెనాల్టీ చెల్లించాల్సివుంటుంది. ఇంతసంగారాలో ఈ పథకం గురించి 32 ప్రాంతాలలోగూడా ఈ సౌకర్యం కల్పించబడింది ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరబడింది.

ఇజ్రాయిల్‌చే కాల్పుల విరమణ ఉల్లంఘన. సిరియా రాయబారి వెల్లడి

బరాస, నవంబరు 13

కాల్పుల విరమణ ఒప్పందం తీర్మానం ఆమోదించిన తరువాత హర్మాన్ పర్వత ప్రాంతంలో పాలా గ్రామాలను ఇజ్రాయిల్ ఆక్రమించిందని సిరియా ఆరోపించినట్లు డి. పి. ఎ వార్తా సంస్థ తెలిపింది

ఐ.రా.స ప్రధాన కార్యదర్శి వాల్డ్‌హీమ్‌కు ఐ.రా.స లోని సిరియా రాయబారి హస్సాంకెలాని వ్రాసిన లేఖలో గోలాన్ పర్వత పాదాలక్రిందనున్న హదర్, జబ్బుట, అల్ - షాంద్ బ్యూట్లిన్ గ్రామాలను ఇజ్రాయిల్ ఆక్రమించిందని తెలిపారు.

భద్రతా సమితి కాల్పుల నిరమణ తీర్మానాలను తుచ్చు ఇజ్రాయిల్ ఉల్లంఘించడం ద్వారా ఉద్రిక్త పరిస్థితిని సృష్టిస్తుందని, భద్రతాసమితి ఇజ్రాయిల్‌ను అదుపులో పెట్టగలిగితే పూనుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

భద్రతాసమితి తీర్మానాలను ఇజ్రాయిల్ అమలుపరచనందున సిరియా ఆశిస్తున్నదని అయన తెలిపారు.

అయిల్ కంపెనీల కొత్త పథకాలు

మద్రాసు, నవంబరు 13

పెట్రోలు శుద్ధిగోలుకు డీలర్లు నిరాకరించినందువల్ల ఏర్పడిన స్థితి నెదుర్కొనేందుకు అయిల్ కంపెనీలు కొత్త పథకాలు రూపొందిస్తున్నాయని తెలుస్తోంది.

తమకు ఎక్కువ కమిషన్ కావాలని డీలర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ రోజు మరిన్ని పెట్రోలు బంకులలో "విల్వ లేదు" అన్న బోర్డులు తగిలించారు. కాని కొన్ని బంకులను తెరచి వుంచేందుకు అయిల్ కంపెనీలు యత్నిస్తున్నాయి

కంపెనీలముందే నూనె కొనకూడదని డిలర్లలోని డీలర్లు కూడా నిర్ణయించినట్లు డీలర్ల సంఘ ప్రతినిధివెల్పారు. ఉత్పాదకం ఢిల్లీలో కేంద్ర పెట్రోలియం మంత్రి శ్రీ బారువాసు,ఇతర అధికారులను కలుసుకోవాలని డీలర్లు అనుకుంటున్నారు.

తమ ప్రత్యక్ష అధివత్యంలో ఉన్న బంకల నుండి పెట్రోలు అమ్మకం సాగిస్తామని నూనె కంపెనీ ప్రతినిధి చెప్పారు.

దొంగవ్యాపారులకు కంటకతలం

సోవియట్ పరిస్థితిని వివరిస్తూ శ్రీ గజ్జెల మల్లారెడి ప్రసంగం

కడప, నవంబరు 12

వడ్డీ వ్యాపారులు, దొంగ వ్యాపారస్తులు సోవియట్ దేశాన్ని దర్శిస్తే అక్కడ వెండు గం

ధరలు పెరగకుండా ప్రభుత్వం చర్యలు

కాయిదాతీర్మానంపై చర్చకు సమాధానమిస్తూ లోక్‌సభలో ఆర్థికమంత్రి శ్రీ చావన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 12

ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ఇంకా నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా చూడటమేనని ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోక్‌సభలో తెలియచేశారు.

శ్రీ యస్. యం. బెనర్జీ లాయిదా తీర్మానంపై నాలుగున్నర గంటలపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ లాయిన్న వివరాలలో వివరణ ఇవ్వడం వల్ల ఇంకా ఏ ప్రయోజనం లేదన్నారు.

ప్రభుత్వం తీసుకున్న వివిధ తత్వాల ఫలితంగా ప్రస్తుత పరిస్థితి పట్ల ఆందోళన తగ్గి, శేష విశాఖపురాన పై తరిని చేపట్టడం వల్ల అవసరం లేదని ఆర్థికశాఖామంత్రి అన్నారు.

"అయితే అనవసరంగా పరిస్థితి అదుపు తప్పుతుందని చెప్పడమనేదేమీ లేదు. ప్రస్తుత పరిస్థితిలో కొంత మెరుగుదల వున్నప్పటికీ రాబోయే కాలంలో మరింతగా మెరుగవుతుంది" అని చెప్పారు.

నిత్యావసర, గోధుమలు, నూనె విత్తనాలు మొదలయిన నిత్య జీవితావసర వస్తువుల ధరలు ఊరికే తగ్గుతూ వస్తున్నాయని శ్రీ చావన్ పేర్కొన్నారు.

శ్రీ యస్. యస్. మిశ్రా (సిండికేట్) మాట్లాడుతూ ఎన్నికల స్థానంలో దరఖాస్తు స్వీకరించాలని ఎలక్షన్ కమిషనుకు ప్రశ్నించారు.

ప్రకటన సమయం అత్యంతరాలమధ్య శ్రీ చావన్ తమ ప్రకటనలో కొనసాగిస్తూ ఆహారధాన్యాల నేకరణ ధరను పెంచడం కోసం కొనసాగించే పథకాలు ఈ వస్తువుల విడుదల రేటు పెంచడం వల్ల ప్రయోజనం లేకుండాపోతుందని అన్నారు.

ఈ విషయంలో ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ జగజీవన్ రామ్ ఆధ్వర్యంలో ఏర్పడిన ఉపసంఘం సమాధానమిస్తూ లాయిన్న సలహాలు పరిశీలిస్తుందని చెప్పారు.

ధరల దేశంలోని, పెరుగుతున్న వాటి ధరలు పెరగాయని శ్రీ బెనర్జీ అన్నారు. పప్పుల ధరలు పెరిగిపోయాయని, ప్రభుత్వం ఆదేశంగా ఒక్క పెరుగుతున్న ధరల కొంతమంది పక్షపాతం చేసిన విమర్శను ప్రస్తావిస్తూ ప్రభుత్వం అప్రమత్తంగా పోరాడుతుందనుకుంటున్నదని, అంటూ ఆర్థిక తత్వాలను తీసుకున్నదని చెప్పారు.

ధరల పెరుగుదల పరిస్థితిని ప్రస్తావిస్తూ ప్రభుత్వ నిర్మాణ పథకాలు కడవ ప్రారంభం అయి 96 లక్షల టన్నుల ఉపరితల నిల్వలు ఉన్నవి. అంటే ప్రభుత్వం తీసుకున్న విధానాలు ఈ విధంగా చేయలేదని చెప్పారు.

పెట్రోలు ధరలు పెరగడంవల్ల నిత్యావసరాలలో కొంత మెరుగుదల వస్తుందని రాబోయే కాలంలో మరింతగా మెరుగవుతుంది" అని చెప్పారు.

నిత్యావసర, గోధుమలు, నూనె విత్తనాలు మొదలయిన నిత్య జీవితావసర వస్తువుల ధరలు ఊరికే తగ్గుతూ వస్తున్నాయని శ్రీ చావన్ పేర్కొన్నారు.

ప్రకటన సమయం అత్యంతరాలమధ్య శ్రీ చావన్ తమ ప్రకటనలో కొనసాగిస్తూ ఆహారధాన్యాల నేకరణ ధరను పెంచడం కోసం కొనసాగించే పథకాలు ఈ వస్తువుల విడుదల రేటు పెంచడం వల్ల ప్రయోజనం లేకుండాపోతుందని అన్నారు.

శ్రీ యస్. యస్. మిశ్రా (సిండికేట్) మాట్లాడుతూ ఎన్నికల స్థానంలో దరఖాస్తు స్వీకరించాలని ఎలక్షన్ కమిషనుకు ప్రశ్నించారు.

ఇంకా ఈ క్రింది సమాధానాన్ని వెలిపారు.

ప్రమతి సత్యవతి అక్టోబరు 19 న హత్య చేయబడింది. కర్నూలు జిల్లాకు అనంతరం నిన్న శ్రీ పైనారాయణరావును, నేడు శ్రీ గద్దె ఎల్లయ్యను ఆర్థికశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు. శ్రీ నారాయణరావు శ్రీమతి సత్యవతి మేనమామ భార్య సోదరుడు, నందిగామ యస్. టి. ఆర్. కళాశాలలో పైనవి. కామర్స్ తప్పు వున్నారు. వేర్పాటు ఉద్యమంలో అక్కడ ప్రముఖ పాత్ర వహించిన అతను ఆ సమయంలో ఏలాంటి తీవ్రవాది అంటారు. పేదకుటుంబానికి చెందిన శ్రీ నారాయణను సత్యవతి హంతకుడు పరిగణిస్తున్నారు. పోర్టు ఉద్యమం అనంతరం ఎ

భారతీయ భాషల కేంద్ర సంస్థ

(కేంద్ర ప్రభుత్వ విద్యా, మరియు సాంఘిక సంక్షేమ మంత్రిత్వశాఖ)

మానస గంగోత్రి - మైసూరు - 570006

నంబరు యస్. 1-6/73 : పై సంస్థలోని, అలాగే దాని ప్రాంతీయ భాషా సంస్థలలోని ఈ క్రింది క్లాసు 1 పోస్టులలో నియమించేందుకు దరఖాస్తులు కోరబడుతున్నవి.

సి. ఐ. ఐ. యల్. మానస గంగోత్రి, మైసూరు - 6

1. ఇద్దరు డిప్యూటీ డైరెక్టర్లు : వేతనం : రు. 1100-50-1300-60-1600

విద్యార్హతలు : గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి లేదా దానికి సమానమైన విద్యా సంస్థ నుండి భాషా శాస్త్రంలో; లేదా శబ్ద వ్యుత్పత్తి శాస్త్రంలో, లేదా భారతీయ భాషలో ద్వితీయశ్రేణి యం ఏ డిగ్రీ (2) భాషా శాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీ మరియు ఈ క్రింద తెలియజేసిన వాటిలో పదుగురమం 5 సంవత్సరములు బోధనా మరియు వృత్తి లేదా పరిశోధనానుభవం లేదా 7 సంవత్సరములు బోధనా మరియు వృత్తి లేదా పరిశోధనానుభవం : (ఎ) యం ఏ. శాస్త్రీయ భాషాశాస్త్ర బోధనలో, భారతీయభాషల్లో లేదా శబ్ద వ్యుత్పత్తి శాస్త్రంలో (b) భాషా శాస్త్రంలో యం ఏ. శాస్త్రీయ భాషల్లో లేదా భాషా శాస్త్రంలో. వయస్సు : 45 సంవత్సరాలకు లోపు

2. ముగ్గురు రీసెర్చ్ ఆఫీసర్లు: వేతనం రు 700-40-1100-50/5-1250

విద్యార్హతలు : (1) గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి లేదా దానికి సమానమైన విద్యా సంస్థ నుండి భాషాశాస్త్రంలో లేదా శబ్ద వ్యుత్పత్తి శాస్త్రంలో లేదా భారతీయ భాషల్లో ద్వితీయ శ్రేణి యం. ఏ. డిగ్రీ (2) భాషా శాస్త్రంలో లేదా దానికి సంబంధించిన రంగాలలో ఉన్నత ప్రమాణంగల ప్రచురితమైన పరిశోధన. (3) భాషా శాస్త్రరంగాలలో 5 సంవత్సరాల పరిశోధన, లేదా బోధనానుభవం. వయస్సు : 40 సంవత్సరాల లోపు

3 ఒక రీసెర్చ్ ఆఫీసరు: వేతనం రు. 700-40-1100-50/-2 1250

విద్యార్హతలు : (1) గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి లేదా దానికి సమానమైన విద్యా సంస్థ నుండి భాషాశాస్త్రంలో లేదా శబ్దవ్యుత్పత్తి శాస్త్రంలో లేదా హిందీ/బెంగాలీ భాషలో ద్వితీయశ్రేణి యం. ఏ డిగ్రీ. (3) పైన తెలియ చేయబడిన సీనియర్ సంబంధించిన 2 పోస్టులు 2, 3 నిబంధనలు దీనికి సంబంధించిన 2, 3 నిబంధనలుగా వుంటాయి. వయస్సు: 40 సంవత్సరాల లోపు.

4. ముగ్గురు జూనియర్ రీసెర్చ్ ఆఫీసర్లు: వేతనం రు. 400 400-450-30 600-35-670 EB-35-950.

విద్యార్హతలు: (1) గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి లేదా దానికి సమానమైన విద్యాసంస్థ నుండి భాషాశాస్త్రంలో లేదా శబ్దవ్యుత్పత్తిశాస్త్రంలో లేదా భారతీయ భాషల్లో లేదా విద్యాసంబంధమైన హోల్డర్లో ద్వితీయశ్రేణి యం. ఏ డిగ్రీ. (2) భాషాశాస్త్రరంగంలో 3 సంవత్సరాల పరిశోధన లేదా బోధనానుభవం. వయస్సు: 35 సంవత్సరాలలోపు.

5. ఒక జూనియర్ రీసెర్చ్ ఆఫీసరు: వేతనం: రు. 400-400-450 30-600-35-670 EB 35-950.

విద్యార్హతలు: (1) గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి లేదా దానికి సమానమైన విద్యాసంస్థనుండి భాషాశాస్త్రంలో లేదా శబ్దవ్యుత్పత్తిశాస్త్రంలో లేదా హిందీ/బెంగాలీ భాషల్లో ద్వితీయశ్రేణిలో యం. ఏ. డిగ్రీ (2) భాషాశాస్త్ర రంగంలో 3 సంవత్సరాల పరిశోధన లేదా బోధనానుభవం. వయస్సు: 35 సంవత్సరాలలోపు.

దక్షిణ ప్రాంతీయ భాషా కేంద్రం, మానసగంగోత్రి, మైసూరు-6

6. కన్నడలో యిద్దరు లెక్చరర్లు: వేతనం రు. 400-400-450-30-600 35-670-EB-35-950

విద్యార్హతలు: (1) గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి లేదా దానికి సమానమైన విద్యాసంస్థ నుండి భాషాశాస్త్రంలో లేదా శబ్దవ్యుత్పత్తిశాస్త్రంలో లేదా కన్నడ భాషలో ద్వితీయశ్రేణి యం ఏ. డిగ్రీ. (2) భాషాశాస్త్ర రంగంలో 3 సంవత్సరాల పరిశోధన లేదా బోధనానుభవం వయస్సు: 35 సంవత్సరాలలోపు.

7. తమిళంలో యిద్దరు లెక్చరర్లు: వేతనం రు. 400-400-450-30 600-35-670-EB 35-950.

విద్యార్హతలు: (1) గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి లేదా దానికి సమానమైన విద్యా సంస్థనుండి భాషా శాస్త్రంలో లేదా శబ్దవ్యుత్పత్తి శాస్త్రంలో లేదా తమిళ భాషలో ద్వితీయ శ్రేణి యం. ఏ డిగ్రీ (2) భాషాశాస్త్ర రంగంలో 3 సంవత్సరాల పరిశోధన లేదా బోధనానుభవం. వయస్సు: 35 సంవత్సరాలలోపు.

8 తెలుగులో ఒక లెక్చరర్ : వేతనం రు. 400-400-450-30-600-35-670-ఇ. బి.-35-950

విద్యార్హతలు : (1) గుర్తింపబడిన యూనివర్సిటీనుండి లేదా విద్యా సంస్థనుండి ద్వితీయశ్రేణి యం. ఏ. డిగ్రీ (2) భాషా శాస్త్ర రంగంలో 3 సంవత్సరాల పరిశోధన లేదా బోధనానుభవం.

తూర్పు ప్రాంతీయ భాషా కేంద్రం లక్ష్మీసాగర్, భువనేశ్వర్.

9 ఒక ప్రిన్సిపాల్ : వేతనం విద్యార్హతలు పైన తెలియజేయబడిన సీనియర్ నెంబరు 2 పోస్టుకు మాదిరిగానే.

10. బెంగాలీ భాషలో యిద్దరు లెక్చరర్లు: వేతనం రు. 400-400-450-30-600-35-670-EB-35 950.

విద్యార్హతలు గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి లేదా విద్యా సంస్థ నుండి భాషాశాస్త్రంలో లేదా శబ్దవ్యుత్పత్తి శాస్త్రంలో లేదా బెంగాలీ భాషల్లో ద్వితీయశ్రేణి యం. ఏ డి గ్రీ. (2) భాషా శాస్త్ర రంగంలో 3 సంవత్సరాల పరిశోధన లేదా బోధనానుభవం వయస్సు: 35 సంవత్సరాలలోపు.

ఉత్తరప్రాంతీయ భాషాకేంద్రం పంజాబ్ యూనివర్సిటీ కాంపస్ పాటియాలా

11. కాశ్మీర్ భాషలో యిద్దరు లెక్చరర్లు: వేతనం రు. 400-400-450-30-600-35-670 EB-35-950 విద్యార్హతలు: (1) గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి లేదా దానికి సమానమైన విద్యా సంస్థ నుండి భాషా శాస్త్రంలో లేదా శబ్దవ్యుత్పత్తి శాస్త్రంలో లేదా భారతీయ భాషల్లో ద్వితీయ శ్రేణి యం. ఏ. డి గ్రీ. (2) భాషా శాస్త్ర రంగంలో 3 సంవత్సరాల పరిశోధన లేదా బోధనానుభవం. వయస్సు: 35 సంవత్సరాలలోపు

ఉత్తరప్రాంతీయ భాషాకేంద్రం-(సోలాన్) హిమాచల్ ప్రదేశ్

12. ఒక ప్రిన్సిపాల్ : వేతనం రు. 700-40-1100-50/2-1250. విద్యార్హతలు: (1) గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి లేదా దానికి సమానమైన విద్యా సంస్థ నుండి భాషా శాస్త్రంలో లేదా శబ్ద వ్యుత్పత్తి శాస్త్రంలో లేదా ఉర్దులో ద్వితీయ శ్రేణి యం. ఏ డిగ్రీ. 2, 3 నిబంధనలు పైన తెలియచేయబడిన సీనియర్ నెంబరు 2 పోస్టుకు వున్న 2, 3 మాదిరిగానే. వయస్సు: 40 సంవత్సరాల లోపు.

13. ఒక జూనియర్ రీసెర్చి ఆఫీసరు: వేతనం: రు 400-400-450-30-600-35-670-EB-35-950 విద్యార్హతలు: (1) గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి లేదా దానికి సమానమైన విద్యా సంస్థనుండి భాషా శాస్త్రంలో లేదా శబ్ద వ్యుత్పత్తి శాస్త్రంలో లేదా ఉర్దులో ద్వితీయ శ్రేణి యం. ఏ డిగ్రీ. (2) భాషాశాస్త్ర రంగంలో 3 సంవత్సరాల పరిశోధన లేదా బోధనానుభవం. వయస్సు: 35 సంవత్సరాల లోపు

15 ఉర్దులో నలుగురు లెక్చరర్లు: వేతనం, వయస్సు పైన తెలియ జేయబడిన సీనియర్ నెంబరు 13 పోస్టుకు వున్నట్లుగానే

ప్రభుత్వ ఆదేశాల మేరకు షెడ్యూల్డ్ కులాలు, జాతుల అభ్యర్థులు, ఎక్స్ సర్వీసుమెన్‌ల విషయంలో అన్ని పోస్టులకు సంబంధించి వయో పరిమితి 5 సంవత్సరాలవరకు సడలింపు జరుగుతుంది

ఈ పోస్టులన్నీ 1974 ఫిబ్రవరి 28 వరకు ప్రస్తుతం మంజూరు చేయబడినవి. వాటిని కొనసాగించవచ్చు. అది యు. పి. యస్. పి ద్వారా చేయబడుతాయి కాబట్టి తాత్కాలిక ప్రాతిపదికపై నియామకాలు జరుగుతాయి.

ఇదివరకు మే మిచ్చిన ప్రకటనలను పునర్వ్యవస్థీకరించుకొని పై పోస్టులకు దరఖాస్తులు పెట్టుకొన్నవారు తిరిగి వారు కోరుకుంటే దరఖాస్తు చేసుకోవచ్చును.

తెల్లకాగితం మీద విద్యార్హతల వివరాలు, పనిచేసిన డివిజన్, పనిచేసిన్స్ అనుభవం (సంవత్సరాలు, నెలల పూర్తి వివరాలతో) ప్రస్తుతం ఏ పోస్టులో వున్నది, ప్రస్తుతం పొందుతున్న జీతం మొదలగు వాటిని వారు నాలుగు దరఖాస్తు ఫారములను, 1973 నవంబరు 27 లోపల డైరెక్టర్ డి రెక్టరు, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్, మానసగంగోత్రి మైసూరు-570006కు పంపాలి. దరఖాస్తుదారులు ఇప్పటికే ఉద్యోగిగా వుంటే అలాంటివారు వారి వారి నిర్దేశిత పద్ధతిలో దరఖాస్తులు పంపాలి. అవసరమైతే ముందుగా నేరుగా దరఖాస్తు లను పంపుకోవచ్చు.

—davp. 511 (84)/73

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రవ్యాపితధర్నాలు

అధికధరలకు నిరసనగా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన

(విశాలాంధ్ర బెంగాల్ విలేకరి)

కలకత్తా, నవంబరు 12

నియ్యం, దాన్యం బోకు వ్యాపారం స్వాధీనం వగైరా ఏడు అంశాల డిమాండ్ల కోసం పశ్చిమ బెంగాల్‌లోని 16 జిల్లాలలోని జిల్లా, సబ్ డివిజన్ ఆఫీసు యెదుట వేలాది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, సభ్యులు, సామూహిక ధర్నాలు జరిపారు. ఇదే సందర్భాన్ని పురస్కరించుకుని పశ్చిమ బెంగాల్‌లోని స్కూళ్ళు, కళాశాల విశ్వ విద్యాలయాల విద్యార్థులు కిరోసిన్ వగైరా తదితర జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా క్లాసులకు గైర్హాజరయ్యారు. రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్, కాంగ్రెసు విద్యార్థి విభాగం ధ్రాత్రపరిషత్తు సమ్మె జరపవలసిందిగా ఐక్యంగా పిలుపునిచ్చాయి

మార్క్సిస్టుపార్టీ పెత్తనం క్రింద వున్న కొమ్మిది పార్టీల సంయుక్త సమితి, కూడా వివిధ జిల్లాలలో సామూహిక భోజన ధిక్కారం జరిపింది. కామన్ పార్టీల సభ్యులు, కార్యకర్తలు ఆహారాందోళన సందర్భంగా అనేకమంది అరెస్టయ్యారు.

ఏడు అంశాల ఆందోళన కార్యక్రమం మేరకు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు రెండు రోజుల సామూహిక ధర్నాలు జరిపారు.

నియ్యం, దాన్యం బోకు వ్యాపారం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనీ పట్టణ, పల్లెలలో పనిచేసిన రేషన్ ప్రాంతాలలో రేషన్‌లో విధించిన కోతను రద్దుపరచి, పూర్తి రేషన్ పునరుద్ధరించాలనీ, వస్త్రాలు, వాద్యత్తైలాలు, పప్పుధాన్యాలు, మొదలగువి, తదితర జీవితావసరాలు అందించాలనీ, ఆ విధంగా స్వాధీనం చేసుకున్న ఆహార ధాన్యాలను 50 శాతం స్థానిక ప్రజలకు అమ్మించవలసిందిగాను, పరిశ్రమలకు పెద్ద మొత్తాన సహాయం అందచేయవలసిందిగాను, యింకా అనేకకోర్కెలు తెలియజేశారు.

అన్ని జిల్లాలలోని ప్రజలు ధర్నా కార్యక్రమంలో అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు

అలిపూర్‌లో సుమారు రెండువేల మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, సభ్యులు అత్యధిక సంఖ్యాకులు రైతులు మహా దర్నాలను గంటలపాటు ధర్నా జరిపారు. జిల్లాలో ధర్నా కార్యక్రమాలవల్ల అనేక పనులు నిలిచిపోయాయి. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు అరవింద ఘోష్, ఎబనింగ్, కనారీహల్దార్, ఎం. ఎల్. ఎ., ధర్నా కార్యక్రమానికి నాయకత్వం వహించారు ఉత్తర 24పరగణాల జిల్లాలోబరసాత్ కోర్టు యెదుట బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది

ప్రదర్శనలో రైతులు, వ్యవసాయ కార్మికులు, తదితర పేద కార్మికులు సుమారు మూడు వేల మంది పాల్గొన్నారు. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు నరేన్ గుహ, శక్తిదాసు, ఎం. ఎల్. ఎ శివపాద భట్టాచార్య, ఎం. ఎల్. ఎ డాక్టర్ సాధన్ సేన్ ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

బర్ద్వాన్ జిల్లా ముఖ్య పట్టణంలో రెండు వేల మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, సభ్యులతో జరిగిన ప్రదర్శనపై పోలీసులు లాఠీచార్జి జరిపారు. ధర్నాలో పాల్గొన్న 190 మంది కమ్యూనిస్టు కార్యకర్తల్ని పోలీసులు అరెస్టు చేశారు

మిడ్నాపూర్ జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ హెడ్ క్వార్టర్ల వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

మిడ్నాపూర్ సాగర్ వద్ద భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి కార్యవర్గ సభ్యుడు శ్రీ విశ్వనాథముఖర్జీ ఎం. ఎల్. ఎ. ధర్నాకు నాయకత్వం వహించారు. జిల్లాపార్టీ కార్యదర్శి జాన్‌గ్రాం, శ్రీమతి గీతాముఖర్జీ తమ బ్లాక్ సబ్‌డివిజన్‌లోను ధర్నా కార్యక్రమాలకు నాయకత్వం వహించారు.

హౌరాలో, జగత్ బల్లభ్‌పూర్ బి. డి. ఓ. ఆఫీసు యెదుట, ఉలుబెరియా యస్. డి. ఓ. ఆఫీసు యెదుట ధర్నా కార్యక్రమాలు జరిగాయి ఈ రెండు ప్రాంతాల్లోను ధర్నాలకు శ్రీయుతులు హేమంత ముఖర్జీ, దిలీప్ ముఖర్జీ, అదిత్‌దాస్ తదితరులు నాయకత్వం వహించారు. ఉత్తర బెంగాల్‌లోని అన్ని జిల్లాలలోను, కొండ ప్రాంతమయిన దార్జిలింగ్‌తోసహా అన్ని ప్రాంతాల్లోనుధర్నా కార్యక్రమాలు జరిగాయి.

రాష్ట్రవ్యాపిత విద్యార్థిసమ్మె

కాంగ్రెసు విద్యార్థులలో ఒక భాగం కొన్ని జాతీయ విద్యార్థి సంస్థలు సమ్మె నిర్వహించాలని ప్రయత్నించినా, రాష్ట్రవిద్యార్థి ఫెడరేషన్, ధ్రాత్రపరిషత్ నిర్వహించిన రాష్ట్రవ్యాపితసమ్మె బ్రహ్మాండంగా విజయం పొందింది

కలకత్తా విశ్వవిద్యాలయంలో శిక్షణదారుల కమిటీ, ధ్రాత్రపరిషత్ నుండి చీలిపోయిన ముగ్గురు కార్యకర్తలు సమ్మె జరుపుతున్న విద్యార్థులపై కత్తులు, బాంబులు, పోలా బుడ్డలతో దాడి చేశారు.

విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలు,

ఇండియన్ టుబాకో అసోసియేషన్ ఎన్నికలు

గుంటూరు, నవంబరు 13

ఇటీవల గుంటూరులో జరిగిన ఇండియన్ టుబాకో అసోసియేషన్ జనరల్‌బాడి సమావేశంలో అధ్యక్షులు శ్రీ బి. వి. నరసయ్య, కార్యదర్శిగా శ్రీ జి. టి డి. రామచంద్రరావు ఎన్నికయ్యారు.

ఈ సమావేశానికి శ్రీ కె. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ యం. లక్ష్మయ్య, శ్రీ కె. శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ యం. రామారావు, కోశాధికారిగా శ్రీ యం ఇన్నయ్య ఎన్నికయ్యారు

అసోసియేషన్ మేనేజింగ్ కమిటీని, ఆఫీసు బేరర్లను ఎన్నిక చేసేందుకు శ్రీయుతులు చేబ్రోలు హనుమయ్య, బాబు సేట్, వై. కె యస్. ప్రకాశరావు, ఏ. ఆర్. పార్థసారథి, జి రామలింగేశ్వరరావు, జి. అమరయ్యతో ఒక పానల్ ఎన్నుకున్నారు. ఈ పానల్ ప్రకటించిన నూతన ఆఫీసు బేరర్లను, మేనేజింగ్ కమిటీ సభ్యులను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది

మేనేజింగ్ కమిటీకి ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీయుతులు చేబ్రోలుహనుమయ్య, వై. కె యస్. ప్రకాశరావు, వి. వీరభద్రరావు, కె రామకృష్ణమూర్తి, కె వెంకటేశ్వర్లు, మాదాల వెంకటేశ్వరరావు, పి హెచ్. వెంకటేశ్వర్లు, డి వి. అప్పారావు శేషయ్య, కె వి. రత్నం, కామని రామయ్య పేర్లను నూతన అధ్యక్షులు శ్రీ బి. వి. నరసయ్య ప్రకటించారు.

తణుకులో రాష్ట్ర జౌళి కార్మికుల మహాసభ

నవంబర్ 17, 18 తేదీల్లో

హైద్రాబాద్, నవంబర్ 12

నవంబర్ 17, 18 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో జరిగే రాష్ట్ర స్థాయి జౌళి కార్మికుల మహాసభకు, అనుబంధంగా నిమిత్తం లేకుండా రాష్ట్రంలోని అన్ని జౌళి కార్మిక సంఘాలు తమ ప్రతినిధులను సంపాదించిగా విస్తృతి చేస్తూ రాష్ట్ర జౌళి కార్మికుల మహాసభ కన్వీనర్ శ్రీ అమ్‌లోక్ రాం నేడొక పత్రికా ప్రకటన చేశారు

ఈ మహాసభ రాష్ట్ర జౌళి కార్మికుల సమస్యలను మాత్రమేకాకుండా, జౌళిపరిశ్రమ ప్రత్తి ఉత్పత్తిదారుల సమస్యలను కూడా చర్చించి, రాష్ట్ర వ్యాపితంగా చేపట్టాల్సిన ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించగలదని ఆయన తెలిపారు.

ఇతర రాష్ట్రాల్లో జౌళి కార్మికుల సమస్యా పోరాటాల ద్వారా వేతనాలు పెంచుకోగలిగారని, మన రాష్ట్రంలో రెండవ వేతనసంఘం నిర్ణయం మేరకు కార్మికులు స్వల్ప వేతనాలు పొందుతున్నారని వేతనసంఘనిర్ణయాలకుతోడు ఏడాది ఆలస్యం గడవు తీరిపోతుందని ఆయన తెలిపారు.

ప్రస్తుతం దేశంలోని జౌళి పరిశ్రమ సంక్షోభం నుండి బయటపడి కొత్త పనులు తీసుకుంటున్నదని, తమకు జౌళి కార్మికులు ఉక్కు, సిమెంటు, భారీ ఇంజనీరింగ్ పరిశ్రమల కార్మికులు ఒప్పందాల వలన పొందిన అధిక వేతనాలను, జాతీయ ద్విపక్ష ఒప్పందం ద్వారా పొందుటకు హక్కు కలిగి వున్నారని ఆయన తెలిపారు

తణుకులో జరగబోయే ఈ మహాసభ పైరైతాంగ సాదనకై కృషి చేసేందని శ్రీ అమ్‌లోక్‌రాం తెలిపారు

అందోళనా వారోత్సవం

శ్రీ పుల్లారెడ్డి పిలుపు

హైదరాబాద్, నవంబర్ 12

దరల పెరుగుదలకు విరుద్ధంగానికి, బ్లాక్ మార్కెటింగ్‌కు కళ్ళెంకు వ్యతిరేకంగా ఈనెల 17 నుంచి 23 వ తేదీ వరకు ఆందోళన వారోత్సవాన్ని నిర్వహించవలసిందిగా రాష్ట్ర యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. పుల్లారెడ్డి నేడు ఒక ప్రకటనలో విద్యార్థులకు, యువకులకు పిలుపునిచ్చారు.

జిల్లా, తాలూకా కార్యాలయాలముందు పెద్ద ఎత్తున ప్రదర్శనలు, ధర్నాలు, సభలు నిర్వహించడంద్వారా ఆందోళన వారోత్సవాన్ని జరుపవలసిందిగా ఆయన కోరాడు.











పోస్టుద్వారా హిందీ నేర్చుకోండి

ప్రత్యేకమైన కోర్సులు

కేంద్ర ప్రభుత్వోద్యోగులకూ, కేంద్రీయ విద్యాలయాల టీచర్లకూ, చట్టబద్ధమైన సంస్థలు/పరిశ్రమలలో పనిచేసే ఉద్యోగులకూ.

హిందీ మాతృభాష కానటువంటి అర్హులైన ఉద్యోగులకు యీ క్రింది కరెస్పాండెంటు హిందీకోర్సులను సెంట్రల్ హిందీ డైరెక్టరేట్ నిర్వహిస్తుంది.

1. ప్రవేశ్ (ప్రాథమికస్థాయిలోని వారికి ఒకసంవత్సరపు ఎలిమెంటరీకోర్సు.)
2. ప్రవీణ్ (దాదాపు మాధ్యమికస్థాయిలో ఒక సంవత్సరపు హిందీ కోర్సు)
3. ప్రాజ్ఞ్య (ఒక సంవత్సరపు అడ్వాన్స్ కోర్సు మెట్రిక్యులేషన్ స్థాయికి సమానమైనది.)

హిందీయేతర భాషలు మాట్లాడే ఉద్యోగుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకంగా రూపొందించబడిన పద్ధతులు ప్రధానంగా అధికార హిందీభాష రీతుల్లో వుంటాయి. హోంమంత్రిత్వశాఖ నిర్వహించే కోర్సుల మాదిరిగానే అదే సిలబస్, అదే పాఠ్యాగ్రంథాలు వుంటాయి.

ఈ కోర్సులు కొత్త తరగతులు 1-1-1974 నుండి ప్రారంభమౌతాయి. ఫీజు, దరఖాస్తులు తీసుకునే గడువు 31-12-1973 వ తేదీ.

అర్హతలు : ఈ క్రింద తెలిసిన అర్హతలు గల కేంద్ర ప్రభుత్వోద్యోగులు కేటగిరీకి చెందినవారు కోర్సులో ప్రవేశానికి అర్హులు.

(I) హిందీ బోధన పథకంక్రింద హోం మంత్రిత్వశాఖచే ఏర్పాటు చేయబడిన హిందీ బోధనాకేంద్రం లేనటువంటి స్థలంలో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వోద్యోగి. (II) అవశేషనర్ సిబ్బంది. (III) క్లాస్ వన్ ఆఫీసర్లు (IV) కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక సంస్థకు చెందిన స్కూలు టీచర్లు మరియు (V) చట్టబద్ధమైన సంస్థలు, ప్రభుత్వ పరిశ్రమలకు చెందిన సిబ్బంది.

దరఖాస్తుదారులు దరఖాస్తులను తమ తమ శాఖలద్వారా పంపాలి.

ఫీజు : నామమాత్రంగా (సంవత్సరానికి) రు 20 వుంటుంది. దరఖాస్తు ఫారముతోబాటు ఫీజును క్రాస్డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డరులో సెంట్రల్ హిందీ డైరెక్టరేటుకు, రామకృష్ణాపురం, న్యూఢిల్లీ పోస్టు ఆఫీసులో చెల్లించబడునట్లు పంపాలి. ఈ క్రింది చిరునామా నుండి ప్రవేశ దరఖాస్తులను ప్రాస్పెక్టస్‌ను పొందవచ్చు దరఖాస్తు ఫారాలు, ప్రాస్పెక్టస్‌ను పొందగోర దలచినవారు 20 పైసల పోస్టేజి స్టాంపు అంటించిన స్వంత చిరునామా గల కవరు (24 సెం x 11 సెం) పంపాలి

కరెస్పాండెన్స్ కోర్సెస్ డిపార్ట్‌మెంటు

సెంట్రల్ హిందీ డైరెక్టరేట్,

(మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ సోషల్ వెల్ఫేర్)

సెక్ట్ బ్లాక్ VII, రామకృష్ణాపురం, న్యూఢిల్లీ - 110022

davp 511 (83) 73

భావి నిర్మాతలు

నేడు బాలలే రేపటి భారత దేశ పౌరులు. మనం వారిని పెంచే తీరులోనే దేశ భవిష్యత్తు ఆధారపడి వుంది.

—జవహర్‌లాల్ నెహ్రూ

మన పిల్లల పట్ల మన కర్తవ్యం నిర్వహిద్దాం.

davp 711(83)

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : పి. రామకోటేశ్వరరావు, ముద్రణ: సర్వతంత్ర ఆఫ్set ప్రింటర్స్, విజయవాడ. 520004 R.NO. 1128/57